www.aksharadarbar.com
సోమవారం 10, జూన్ 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :108 | పేజీలు : 04 | వెల : 05

విధివిధానాలు రూపొందించండి

- ఆగస్టు 15లోగా రుణమాఫీ చేసి తీరాల్సిందే
- పూర్తి డేటా సేకరించి, ప్రణాళిక సిద్ధం చేయండి
- అధికారులతో సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

02



బదిలీల కసరత్తు

- ఎలక్షన్ కోడ్ ముగిసిపోవడంతో తెరపైకి బదిలీల అంశం
- ప్రధానంగా పోలీసుశాఖలో ఆసక్తి రేపుతున్న ట్రాన్స్ ఫర్స్
- ఖాళీ కానున్న స్థానాలపై హాట్ టాపిక్
- లా అండ్ ఆర్డర్ పోస్టింగ్ కోసం తీవ్ర పోటీ
- ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులను కలుస్తున్న కొందరు అధికారులు

పార్లమెంటు ఎన్నికల ప్రవర్తనా నియమావళి ముగిసిపోవడంతో వివిధ ప్రభుత్వ శాఖల్లో బదిలీల అంశం తెరపైకి వచ్చింది. రెవెన్యూ, పోలీసు, పంచాయతీరాజ్, ఇరిగేషన్, విద్య, వైద్య ఆరోగ్యం ఇలా పలు ప్రభుత్వ శాఖల్లో అధికారుల బదిలీలకు కసరత్తు జరుగుతోంది. ఆయా శాఖలో ఒకే పోస్టులో సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న అధికారులకు ప్రస్తుతం స్థానచలనం కలగనుంది. వీరితోపాటు కొన్ని ప్రభుత్వ శాఖల్లో పార్లమెంటు ఎన్నికలకు ముందు నియమితులైన కొందరు అధికారులకూ బదిలీ జరగనుంది. ఈ అధికారుల్లో జిల్లా, డివిజన్, సబ్ డివిజన్, మండల స్థాయి అధికారులు ఉండే అవకాశం ఉంది. లోక్ సభ ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత బదిలీలు ఉంటాయని ప్రభుత్వం నుంచి సంకేతాలు అందడంతో ప్రస్తుతం పని చేస్తున్న స్థానంలోనే కొనసాగేందుకు కొందరు, ఖాళీ కానున్న స్థానాల్లో పోస్టింగ్ కోసం మరి కొందరు అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో తమ శాఖలోని ఉన్నతాధికారులు, ముఖ్య ప్రజాప్రతినిధులను కలుస్తున్నారు. ప్రధానంగా పోలీసు శాఖలో అధికారుల బదిలీల అంశం ఆసక్తి రేపుతోంది. ఈ శాఖలోని లా అండ్ ఆర్డర్ విభాగంలో పనిచేస్తున్న అధికారుల్లో ప్రస్తుతం ఎవరెవరు బదిలీ కానున్నారు? వారి స్థానంలో పోస్టింగ్ కోసం ప్రయత్నం చేస్తున్నది ఎవరు? అనేది హాట్ టాపిక్ గా మారింది. ఖచ్చితంగా ఖాళీ అవుతుందనే సమాచారం ఉన్న స్థానం దక్కించుకోవడం కోసం పలువురు అధికారులు పోటీ పడుతున్నట్లు తెలిసింది. వీరిలో ఉన్నతాధికారుల ఆశీస్సులు కలిగి ఉన్న అధికారులు కొందరు ముఖ్య ప్రజాప్రతినిధుల సహకారం కోసం మార్గాలను వెతుకుతున్నట్లు సమాచారం. దీంతో ఖాళీ కానున్న సబ్ డివిజనల్, ఇన్ స్పెక్టర్, సబ్ ఇన్ స్పెక్టర్ పోస్టుల్లో పోస్టింగ్ ఎవరికి లభించనుందనేది ప్రస్తుతం సర్వత్రా చర్చనీయాంశమైంది.

02

– అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి

కేంద్ర మంత్రులకు శాఖల కేటాయింపు

- బొగ్గు గనుల శాఖ మంత్రిగా కిషన్ రెడ్డి
- బండి సంజయ్ కి హోం ఎఫైర్స్

కేంద్ర మంత్రులకు శాఖల కేటాయింపు సోమవారం జరిగింది. ఇటీవల జరిగిన లోకసభ ఎన్నికల్లో విజయం సాధించిన ఎన్ డి ఏ కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన విషయం తెలిసింది. ప్రధానిగా నరేంద్ర మోడీ, కేబినెట్, సహాయ మంత్రులుగా పలువురు ఎంపీలు ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసింది. అణు, అంతరిక్ష శాఖలతో పాటు మంత్రులకు కేటాయించని శాఖలు నరేంద్ర మోడీ వద్దే ఉన్నాయి. హోం శాఖ అమిత్ షా, రక్షణ శాఖ రాజ్ నాథ్ సింగ్, విదేశాంగ శాఖ జయశంకర్, ఆర్థిక శాఖ నిర్మల సీతారామన్, రోడ్లు రవాణా నితిన్ గడ్కరి, బొగ్గు గనుల శాఖ కిషన్ రెడ్డి, హోం ఎఫైర్స్ బండి సంజయ్, పట్టణ అభివృద్ధి మనోహర్ లాల్ ఖట్టర్, రైల్వే సమాచార ప్రసార శాఖ అశ్విని వైష్ణవ్, విద్యాశాఖ ధర్మేంద్ర ప్రధాన్, పౌర విమానయానం రామ్మోహన్ నాయుడు, వ్యవసాయం శివరాజ్ సింగ్ చౌహన్, వైద్యశాఖ జేపీ నడ్డా, పార్లమెంట్ వ్యవహారాలు కిరణ్ రిజిజు, వాణిజ్యం పీయూష్ గోయల్, క్రీడలు కార్మిక శాఖ మనసుఖ్ మాండవీయ, పర్యావరణం భూపేంద్ర యాదవ్ కు కేటాయించారు.

—అక్షర దర్బార్, ఢిల్లీ

03

అమిత్ షాను కలిసిన నేతలు

కేంద్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన అమిత్ షాను సోమవారం ఢిల్లీలో బీజేపీ నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, బీజేపీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్, బీజేపీ రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు అమిత్ షా ను కలిసిన వారిలో ఉన్నారు.

03

— అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

ప్రభుత్వ శాఖల్లో బదిలీలపై కసరత్తు..!

- ఎలక్షన్ కోడ్ ముగిసిపోవడంతో తెరపైకి బదిలీల అంశం
- ప్రధానంగా పోలీసు శాఖలో ఆసక్తి రేపుతున్న ట్రాన్స్ ఫర్స్
- ఖాళీ కానున్న స్థానాలపై హాట్ టాపిక్
- లా అండ్ ఆర్డర్ పోస్టింగ్ కోసం తీవ్ర పోటీ
- ఉన్నతాధికారులు, ముఖ్య ప్రజా ప్రతినిధులను కలుస్తున్న కొందరు అధికారులు

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి:

పార్లమెంటు ఎన్నికల ప్రవర్తనా నియమావళి ముగిసిపోవడంతో వివిధ ప్రభుత్వ శాఖల్లో బదిలీల అంశం తెరపైకి వచ్చింది. రెవిన్యూ, పోలీసు, పంచాయతీరాజ్, ఇరిగేషన్, విద్య, వైద్య ఆరోగ్యం ఇలా పలు ప్రభుత్వ శాఖల్లో అధికారుల బదిలీలకు కసరత్తు జరుగుతుంది. ఆయా శాఖలో ఒకే పోస్టులో సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న అధికారులకు ప్రస్తుతం స్థాన చలనం కలగనుంది. వీరితోపాటు కొన్ని ప్రభుత్వ శాఖల్లో పార్లమెంటు ఎన్నికలకు ముందు నియమితులైన కొందరు అధికారులకూ బదిలీ జరగనుంది. ఈ అధికారుల్లో జిల్లా, డివిజన్, సబ్ డివిజన్, మండల స్థాయి అధికారులు ఉండే అవకాశం ఉంది. లోక్ సభ ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత బదిలీలు ఉంటాయని ప్రభుత్వం నుంచి సంకేతాలు అందడంతో ప్రస్తుతం పని చేస్తున్న స్థానంలోనే కొనసాగేందుకు కొందరు, ఖాళీ కానున్న స్థానాల్లో పోస్టింగ్ కోసం మరి కొందరు అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో తమ శాఖలోని ఉన్నతాధికారులు, ముఖ్య ప్రజా ప్రతినిధులను కలుస్తున్నారు. ప్రధానంగా పోలీసు శాఖలో అధికారుల బదిలీల అంశం ఆసక్తి రేపుతుంది. ఈ శాఖలోని లా అండ్ ఆర్డర్ విభాగంలో పనిచేస్తున్న అధికారుల్లో ప్రస్తుతం ఎవరెవరు బదిలీ కానున్నారు? వారి స్థానంలో పోస్టింగ్ కోసం ప్రయత్నం చేస్తున్నది ఎవరు? అనేది హాట్ టాపిక్ గా మారింది. కచ్చితంగా ఖాళీ అవుతుందనే సమాచారం ఉన్న స్థానం దక్కించుకోవడం కోసం పలువురు అధికారులు పోటీ పడుతున్నట్లు తెలిసింది. వీరిలో ఉన్నతాధికారుల ఆశీస్సులు కలిగి ఉన్న అధికారులు కొందరు ముఖ్య ప్రజా ప్రతినిధుల సహకారం కోసం మార్గాలను వెతుకుతున్నట్లు సమాచారం. దీంతో ఖాళీ కానున్న సబ్ డివిజనల్, ఇన్ స్పెక్టర్, సబ్ ఇన్ స్పెక్టర్ పోస్టుల్లో పోస్టింగ్ ఎవరికి లభించనుంది అనేది ప్రస్తుతం సర్వత్రా చర్చనీయాంశమైంది.

ఇప్పటికే కొంత క్లారిటీ

పోలీసు శాఖలోని లా అండ్ ఆర్డర్ విభాగంలో పోస్టులకు డిమాండ్ ఉంది. ఈ నేపథ్యంలో బదిలీ కానున్న అధికారుల స్థానాలపై ఇప్పటికే కొంత క్లారిటీ వచ్చినట్లు తెలిసింది. ఉన్నతాధికారుల బదిలీల త్వరలోనే ఉంటాయని వార్తలు వెలువడుతున్నాయి. ఈ బదిలీలతో పాటు కొన్ని సబ్ డివిజనల్, సర్కిల్స్ తో పాటు వివిధ పోలీస్ స్టేషన్లలో స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్ హెచ్ వో)లుగా వ్యవహరిస్తున్న ఇన్ స్పెక్టర్లు, సబ్ ఇన్ స్పెక్టర్ల బదిలీలకూ బదిలీలకు రంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో బదిలీ అయ్యే అధికారులకు సంబంధించి ఇప్పటికే క్లారిటీ వచ్చినట్లు సమాచారం. ఈ అధికారుల్లో ఒకే పోస్టులో దీర్ఘకాలికంగా పనిచేస్తున్న వారితో పాటు గత పార్లమెంట్ ఎన్నికల ముందు పోస్టింగ్ పొందిన అధికారులు ఉన్నట్లు తెలిసింది. వరంగల్ పోలీస్ కమిషనరేట్ విషయానికి వస్తే గత పార్లమెంట్ ఎన్నికల సమయంలో ఎన్నికల కమిషన్ ఓ ఏసీపీపై బదిలీ వేటు వేసింది. ఆస్థానంలో ఓ ఐపీఎస్ అధికారి నియమితులయ్యారు. ప్రస్తుతం ఇక్కడ బదిలీ, పోస్టింగ్ కు అవకాశం ఉన్నట్లు శాఖలో టాక్. ఇక ఈ కమిషనరేట్ పరిధిలో ఇటీవల పార్లమెంటు ఎన్నికల ముందు పోస్టింగ్ పొందిన కొందరు ఇన్ స్పెక్టర్లు, సబ్ ఇన్ స్పెక్టర్లకు కూడా బదిలీ జరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. వీరిలో జనగామ జిల్లాలో ఒకరు, హనుమకొండలో నలుగురు, వరంగల్ జిల్లాలో ముగ్గురు ఇన్ స్పెక్టర్ల బదిలీకి అవకాశం ఉన్నట్లు తెలిసింది. దీంతో బదిలీలతో ఖాళీ అయ్యే ఇన్ స్పెక్టర్ల స్థానంలో పోస్టింగ్ కోసం లా అండ్ ఆర్డర్ తో పాటు ఈ శాఖలో లూప్ లైన్ విభాగాల్లో పనిచేస్తున్న ఇన్ స్పెక్టర్లు పలువురు తీవ్ర స్థాయిలో ప్రయత్నాలు సాగిస్తున్నట్లు సమాచారం. ఎలాగైనా పోస్టింగ్ దక్కించుకోవాలని ఉన్నతాధికారులతో పాటు ముఖ్య ప్రజా ప్రతినిధులను కలవడంలో పోటీ పడుతున్నట్లు తెలిసింది. కొన్ని పోలీసు స్టేషన్లలో పోస్టింగ్ కోసం సబ్ ఇన్ స్పెక్టర్లది కూడా ఇదే పరిస్థితి అని సమాచారం. దీంతో బదిలీలతో ఖాళీ అయ్యే స్థానాల్లో పోస్టింగ్ ఎవరికి దక్కనుందనేది ఆసక్తికర చర్చ జరుగుతుంది.

రూరల్ జిల్లాల్లో..

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని రూరల్ ప్రాంతాలైన మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో కూడా లా అండ్ ఆర్డర్ విభాగంలో కొందరు పోలీసు అధికారులకు బదిలీ జరగనుందని సమాచారం. భూపాలపల్లి జిల్లాలో పోస్టింగ్ కోసం ఒక సబ్ డివిజనల్ స్థాయి అధికారి ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. ఇక ఒక ఒక ఇన్ స్పెక్టర్ కు బదిలీ కానున్నారనే సమాచారంతో ఆయన స్థానంలో పోస్టింగ్ కోసం కొందరు ఇన్ స్పెక్టర్లు ప్రయత్నిస్తున్నారు. ఈ జిల్లాలో మూడు పోలీసు స్టేషన్లలో ఎస్ హెచ్ వోలుగా బాధ్యతలు నిర్వహిస్తున్న ముగ్గురు సబ్ ఇన్ స్పెక్టర్లకు వివిధ కారణాలవల్ల స్థానచలనం కలిగే అవకాశం ఉన్నట్లు తెలిసింది. దీంతో ఈ మూడు పోలీస్ స్టేషన్లలో పోస్టింగ్ కోసం కొందరు ఎస్సైలు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ములుగు జిల్లాలో ఒకే పోస్టులో దీర్ఘకాలికంగా పనిచేస్తున్న ఓ ఉన్నతాధికారి బదిలీకి అవకాశం ఉన్నట్లు తెలిసింది. అలాగే ఈ జిల్లాలో ఒకే పోస్టులో దీర్ఘకాలికంగా పని చేస్తున్న ఇద్దరు ఇన్ స్పెక్టర్ల బదిలీకి కూడా ఛాన్స్ ఉందనే సమాచారంతో వారి స్థానాల్లో పోస్టింగ్ కోసం కొందరు ఇన్ స్పెక్టర్లు తమ ప్రయత్నాలు చేస్తున్నారు. ఇక్కడ కొందరు ఎస్సైలకు కూడా బదిలీ జరిగే అవకాశం ఉన్నట్లు తెలిసింది. మహబూబాబాద్ జిల్లాలోనూ ఇదే పరిస్థితి. త్వరలోనే ఈ శాఖలో అధికారుల బదిలీలు జరిగే అవకాశం ఉందనే సమాచారంతో పోస్టింగ్ కోసం ప్రయత్నిస్తున్న అధికారులు తమ ప్రయత్నాలను వేగవంతం చేశారని తెలుస్తుంది.

విధివిధానాలు రూపొందించండి

- ఆగస్టు 15లోగా రుణమాఫీ చేసి తీరాల్సిందే
- పూర్తి డేటా సేకరించి, ప్రణాళిక సిద్ధం చేయండి
- అధికారులతో సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

అక్షర దర్బార్, హైదరాబాద్: రుణమాఫీకి సంబంధించి విధివిధానాలు రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. పంట రుణమాఫీ, ఇతర అంశాలపై వ్యవసాయ, సహకార శాఖ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం హైదరాబాద్ లో సమీక్ష నిర్వహించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రైతు రుణమాఫీ అమలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. రూ.2లక్షల వరకు రుణాలు ఉన్న రైతుల జాబితాను సిద్ధం చేయాలన్నారు. పూర్తి స్థాయిలో బ్యాంకర్ల నుంచి రైతుల వివరాలు సేకరించి అర్హులను గుర్తించాలని తెలిపారు. కటాఫ్ డేట్ విషయంలో సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం అధికారులకు సూచించారు. కేవలం బ్యాంకుల నుంచే కాకుండా, పీఏసీఎస్ నుంచి పంట రుణాలు తీసుకున్న రైతుల వివరాలను అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. రూ.2లక్షల రైతు రుణమాఫీ చేసేందుకు పూర్తి స్థాయి వివరాలతో పాటు అవసరమైన అంచనా వ్యయాన్ని రూపొందించాలని అధికారులకు సూచించారు. రుణమాఫీకి సంబంధించి విధివిధానాలను రూపొందించి స్పష్టమైన ప్రణాళికతో ముందుకు రావాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లో ఆగస్టు 15లోగా పంట రుణమాఫీ చేసి తీరాలని ముఖ్యమంత్రి అధికారులకు తేల్చి చెప్పారు. ఈ సమీక్షా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న సీఎం రేవంత్

నకిలీ ఔషధాలను నియంత్రించాలి

మంత్రి దామోదర రాజనర్సింహ

అక్షర దర్బార్, హైదరాబాద్: రాష్ట్రంలో నకిలీ ఔషధాల తయారీ, విక్రయాలను సంపూర్ణంగా అరికట్టేందుకు ప్రయత్నించాలని హెల్త్ మినిస్టర్ దామోదర రాజనర్సింహ సూచించారు. సోమవారం ఆయన కోఠి లోని వైద్యారోగ్యశాఖ కార్యాలయంలో నూతనంగా ఎంపికైన 17 మంది డ్రగ్ ఇన్స్ పెక్టర్లకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నకిలీ ఔషధ తయారీదారులపై ఉక్కు పాదంతో అణిచివేయడానికి చర్యలు చేపట్టిందని, ఇందులో భాగస్వామ్యం కావాలని సూచించారు. నిరంతర పర్యవేక్షణ కోసం డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ ను బలోపేతం చేస్తున్నామన్నారు. ఎలాంటి ఒత్తిళ్లకు లొంగాల్సిన అవసరం లేదన్నారు.

రోటివేటర్ లో పడి బాలుడు మృతి

నల్లబెల్లి మండలంలో ఘటన

అక్షర దర్బార్, నల్లబెల్లి : ట్రాక్టర్ రోటవేటర్ లో పడి బాలుడు మృతి చెందిన ఘటన నల్లబెల్లి మండలంలోని గోవిందాపూర్ గ్రామ శివారు లైన్ తండాలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. తండాకు చెందిన గుగులోతు ఏసు రాజు దంపతులకు ఇద్దరు కుమారులు. సోమవారం ఉదయం రాజుతో కలిసి తన చిన్న కుమారుడైన బాలు (7) పొలం పనుల నిమిత్తం ట్రాక్టర్ పై వెళ్లి పొలం దున్నుతున్నారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు బాలుడు రోటివేటర్ లో పడి మృతి చెందాడు. ఘటనపై నల్లబెల్లి ఎస్సై రామారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రోదిస్తున్న కుటుంబ సభ్యులు

ఆసుపత్రులను రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

- మహబూబాబాద్ డీఎంహెచ్ వో కళావతి బాయి
- జిల్లా కేంద్రంలోని పలు ఆసుపత్రుల్లో తనిఖీలు

అక్షర దర్బార్, మహబూబాబాద్: క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ ప్రకారం ఆసుపత్రులు, డయాగ్నస్టిక్ సెంటర్లు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మహబూబాబాద్ డీఎంహెచ్ వో బి.కళావతి బాయి తెలిపారు. సోమవారం ఆమె మహబూబాబాద్ పట్టణంలోని హాసిని ఫిజియోథెరపీ క్లినిక్, అరవింద్ ఆసుపత్రి, , రమేష్ చంద్ర మల్టీ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్, కీర్తి ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ –2010 ప్రకారం ఆసుపత్రుల్లో అన్ని సదుపాయాలు కల్పించాలని ఆమె యాజమాన్యాలకు సూచించారు. ప్రతి ఆసుపత్రిలో నిబంధనల ప్రకారం ఓపీ, సర్జరీలు వైద్య పరమైన సేవలకు రేట్ల పట్టికను పెట్టాలని ఆదేశించారు. అలాగే ప్రతి ఆసుపత్రి డయాగ్నొస్టిక్ సెంటర్లు తప్పకుండా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఎవరైనా రిజిస్ట్రేషన్ చేసుకోకుండా నడిపిస్తున్నట్లయితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆసుపత్రి సిబ్బంది వివరాలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో అందజేయాలని ఆదేశించారు. డీఎంహెచ్ వో వెంట డీపీహెచ్ఎన్ వో కావేటి మంగమ్మ, మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

ఆసుపత్రిలో తనిఖీ చేస్తున్న డీఎంహెచ్ వో కళావతి

తహసీల్దార్ కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కాంగ్రెస్ హామీల అమలుపై దృష్టి పెట్టాలి

ఎంసీపీఐ(యూ) నర్సంపేట డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్

అక్షర దర్బార్, దుగ్గొండి : ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి పెట్టాలని ఎంసీపీఐ(యూ) నర్సంపేట డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ కోరారు. సోమవారం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తహసీల్దార్ కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఎన్నికల కోడ్ ముగిసినందున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని కోరారు. ప్రజాపాలన అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క పేదవాడికి అన్యాయం జరగకుండా అవినీతి రహిత పాలన అందించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు నాగెల్లి కొమురయ్య, దుగ్గొండి మండల సహాయ కార్యదర్శి ఎల్లబోయిన రాజు, మండల కమిటీ సభ్యులు బత్తిని కుమారస్వామి, పేరబోయిన ఐలోని, మేరుగు సుధాకర్, మహమ్మద్ సలీం పాషా, గాదం సారంగం తదితరులు పాల్గొన్నారు.

‘రైతు భరోసా’ ఖాతాల్లో జమ చేయాలి

రైతు రక్షణ సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వరికేల కిషన్ రావు

అక్షర దర్బార్, పరకాల: వానాకాలం పంటలకు సంబంధించిన రైతు భరోసా పథకాన్ని జూన్ నెలలో రైతుల ఖాతాల్లో జమ చేయాలని జిల్లా రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికేల కిషన్ రావు ప్రభుత్వాన్ని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షాన ఉండే ప్రభుత్వం కాబట్టి రైతు భరోసా పథకాన్ని రైతులకు ముందుగానే విడుదల చేయాలని తెలంగాణ రైతు రక్షణ సమితి రైతుల పక్షాన కోరారు.

బొగ్గు గనుల శాఖ మంత్రిగా కిషన్ రెడ్డి

- బండి సంజయ్ కి హోం ఎఫైర్స్
- కేంద్ర మంత్రులకు శాఖల కేటాయింపు

అక్షర దర్బార్, ఢిల్లీ: కేంద్ర మంత్రులకు శాఖల కేటాయింపు సోమవారం జరిగింది. ఇటీవల జరిగిన లోకసభ ఎన్నికల్లో విజయం సాధించిన ఎన్డీయే కూటమి కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన విషయం తెలిసింది. ప్రధానిగా నరేంద్ర మోడీ, కేబినెట్, సహాయ మంత్రులుగా పలువురు ఎంపీలు ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసింది. ఈ నేపథ్యంలో ప్రమాణం స్వీకారం చేసిన మంత్రులకు శాఖలను కేటాయిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. అణు, అంతరిక్ష శాఖలతో పాటు మంత్రులకు కేటాయించని శాఖలు నరేంద్ర మోడీ వద్దే ఉన్నాయి. హోం శాఖ అమిత్ షా, రక్షణ శాఖ రాజ్ నాథ్ సింగ్, విదేశాంగ శాఖ జయశంకర్, ఆర్థిక శాఖ నిర్మల సీతారామన్, రోడ్లు రవాణా నితిన్ గడ్కరి, బొగ్గు గనుల శాఖ కిషన్ రెడ్డి, హోం ఎఫైర్స్ బండి సంజయ్, పట్టణ అభివృద్ధి మనోహర్ లాల్ ఖట్టర్, రైల్వే సమాచార ప్రసార శాఖ అశ్విని వైష్ణవ్, విద్యాశాఖ ధర్మేంద్ర ప్రధాన్, పౌర విమానయానం రామ్మోహన్ నాయుడు, వ్యవసాయం శివరాజ్ సింగ్ చౌహాన్, వైద్యశాఖ జేపీ నడ్డా, పార్లమెంట్ వ్యవహారాలు కిరణ్ రిజిజు, వాణిజ్యం పీయూష్ గోయల్, క్రీడలు కార్మిక శాఖ మనసుఖ్ మాండవీయ, పర్యావరణం భూపేంద్ర యాదవ్ కు కేటాయించారు.

గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

అక్షర దర్బార్, పరకాల : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హనుమకొండ మొబైల్ మెడికేర్ యూనిట్ ఆధ్వర్యంలో సోమవారం హనుమకొండ జిల్లా పరకాల మండలం కామారెడ్డిపల్లె గ్రామపంచాయతీ ఆవరణ వయోవృద్ధులకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి, వైద్యులు జి.కిషన్ రావు, మొహమ్మద్ తహర్ మసూద్ ఆధ్వర్యంలో ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ సిబ్బంది గుల్లెపెల్లి శివకుమార్, గంగాధర్, పవన్, రమేష్, రాజు, గ్రామస్తులు కాసగాని రాజ్ కుమార్, కొమ్మిడి మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

అమిత్ షా ను కలిసిన బీజేపీ నేతలు

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి: కేంద్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అమిత్ షా ని సోమవారం ఢిల్లీలో బీజేపీ నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, బీజేపీ నేత అరూరి రమేష్, రాష్ట్ర నాయకుడు ఎర్రబెల్లి ప్రదీప్ రావు అమిత్ షా ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

అమిత్ షాకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న బీజేపీ నాయకులు

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

సాంబరెడ్డి (ఫైల్)

అక్షర దర్బార్, పరకాల: నడికూడ మండలం రాయపర్తి గ్రామానికి చెందిన సాంబ రెడ్డి (59) సోమవారం మార్త స్వామి వ్యవసాయ బావి వద్ద ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. మృతుడి భార్య సులోచన తెలిపిన వివరాల ప్రకారం సాంబరెడ్డి గత కొన్ని రోజులుగా మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో కుటుంబ సభ్యులు మందలించడంతో సోమవారం చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఘటనపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ముగిసిన కరాటే శిక్షణ శిబిరం

అక్షర దర్బార్, పరకాల : క్రియేటివ్ కరాటే డో ఆధ్వర్యంలో మే 1 నుండి జూన్ 10 వరకు నిర్వహించిన ఉచిత కరాటే శిక్షణ శిబిరం సోమవారం ముగిసింది. ఈ సందర్భంగా క్లబ్ వ్యవస్థాపకులు మాడ సంపత్ మాట్లాడుతూ.. 40 రోజులుగా మా వద్ద సెల్ఫ్ డిఫెన్స్, నాన్ చాక్స్, సింగిల్, డబుల్ స్టిక్, స్వాడ్స్, కటా స్పారింగ్ విభాగంలో విద్యార్థులు శిక్షణ పొందినట్లు తెలిపారు. ప్రతిభ చూపిన వారికి తెలంగాణ చీఫ్ పాలకుర్తి పాపయ్య చేతుల మీదుగా బెల్ట్ ప్రదానం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాస్టర్స్ బొట్ల స్వామి, గడ్డం రాజు, పోచంపల్లి రితిక, మహ్మద్ జమీల్ పాల్గొన్నారు.

అక్షర దర్బార్
voice of the people తెలుగు దినపత్రిక

ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి

భూపాలపల్లి కలెక్టర్ భవేష్ మిశ్రా

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : వారం రోజుల్లో ఐడీవోసీ కార్యాలయాన్ని ప్లాస్టిక్ రహిత కలెక్టరేట్ గా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయంలో ప్లాస్టిక్ వినియోగం తగ్గించుట, బయోమెట్రిక్ హాజరు, సీసీ కెమెరాల పనితీరు, ఐడీవోసీ కార్యాలయ గార్డెన్ నిర్వహణ, ఉద్యోగుల సంక్షేమం, వాహన పార్కింగ్ ఏర్పాటు, సోలార్ విద్యుత్ ప్లాంటు ఏర్పాటు, విద్యుత్ ఆదా చర్యలు తదితర అంశాలపై అన్ని శాఖల జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని అన్నారు. అన్ని కార్యాలయాల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, మార్పు మన కలెక్టరేట్ నుండి ప్రారంభం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణ చర్యల్లో భాగంగా ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలు నిర్వహించాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు.

పక్కాగా ఇంటింటి సర్వే జరగాలి

స్వర్వే ప్రక్రియ పక్కాగా జరగాలని కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. సోమవారం ఘనపురం మండలం కర్కపల్లి ఎస్సీ కాలనిలో మంచి నీటి సరఫరా సర్వే ప్రక్రియను ఆయన తనిఖీ చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఇంటింటి సర్వే చేపట్టినట్లు తెలిపారు. రానున్న 10 రోజుల్లో ఈ ప్రక్రియ మొత్తం పూర్తి కావాలని అన్నారు. ఇంటింటికి మంచినీరు అందించేందుకు జిల్లాలో దాదాపు 97,791 వేల ఇళ్లకు నల్లా కనెక్షన్లు ఇచ్చినట్లు తెలిపారు. లీకేజీలతో నీరు వృథా అవుతోందనే ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో జిల్లాలోని 241 గ్రామ పంచాయతీలు, భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి ఇంటిని సర్వే చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఆర్డీవో నరేష్, ఎంపీడీవో భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ భవేష్ మిశ్రా

టెస్కాబ్ అధ్యక్షుడిగా
మార్నేని రవీందర్ రావు

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర సహకార ఎపెక్స్ బ్యాంక్ (TSCAB) అధ్యక్షుడిగా వరంగల్ డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, ఉపాధ్యక్షుడిగా హైదరాబాద్ డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య నియామకమయ్యారు. ఈ మేరకు వారు సహకార సంఘాల రిజిస్ట్రార్ డైరెక్టర్ హరిత నుంచి సోమవారం నియామక పత్రాలు అందుకున్నారు. అనంతరం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో సీసీ అండ్ ఆర్ సీఎస్ డైరెక్టర్, ఐఎఎస్ ఆఫీసర్ హరిత, టెస్కాబ్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ మెదక్ జిల్లా డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, నిజామాబాద్ డిసిసిబి చైర్మన్ కుంటా రమేష్ రెడ్డి, అదిలాబాద్ డిసిసిబి చైర్మన్ ఆది భోజి రెడ్డి, ఖమ్మం డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, మహబూబ్నగర్ చైర్మన్ కోరమని వెంకటయ్య , టెస్కాబ్ మేనేజింగ్ డైరెక్టర్ నేతి మురళీధర్, వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ వైస్ చైర్మన్ కుందూరు వెంకటేశ్వర రెడ్డి , పాలక వర్గ సభ్యులు అన్నమనేని జగన్ మోహన్ రావు, ఎర్రబెల్లి గోపాలరావు, చెట్టిపల్లి మురళీధర్, చాపల యాదగిరి రెడ్డి, కేసిరెడ్డి ఉపేందర్ రెడ్డి, కక్కిరాల హరిప్రసాద్, పోలిపాక శ్రీనివాస్, ఎలుగం రవి రాజా, సాంపల్లి నర్సింగ రావు, మాడుగుల రమేష్ , కంది శ్రీనివాస్ రెడ్డి, ప్రదీప్ చందర్, దొంగల రమేష్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు జోజిరెడ్డి,దేవేందర్, డిసిసిబి సీఈఓ ఎండి వజీర్ సుల్తాన్, టిసిసిబిఏ రాష్ట్ర జనరల్ సెక్రటరీ వి సురేందర్, మాజీ వరంగల్ సీఈవో చిన్నారావు, ఉష శ్రీ , జిల్లా యూనియన్ నాయకులు కృష్ణ మోహన్, రజిత, బ్యాంకు ఉద్యోగులు పాల్గొన్నారు.

మార్నేని రవీందర్ రావును సన్మానిస్తున్న కమిటీ సభ్యులు

మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

పారదర్శకంగా
భగీరథ సర్వే చేయాలి

వరంగల్ కలెక్టర్ పి. ప్రావీణ్య

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి: జిల్లాలోని మిషన్ భగీరథ నల్లా కనెక్షన్లపై ఇంటింటి సర్వే పారదర్శకంగా నిర్వహించాలని వరంగల్ కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. సోమవారం ఎన్ఐటి దర్గా రోడ్డులోని డీఆర్డీఏ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మొబైల్ అప్లికేషన్ శిక్షణా కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జల జీవన్ మిషన్ ద్వారా సర్వే నిర్వహించడం జరుగుతుందని, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల అవసరాల మేరకు త్రాగునీటిని అందించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు తయారు చేస్తుందని, ప్రస్తుతం అందిస్తున్న మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు సరిపోతుందా...? అధికంగా అవసరముందా? అనే విషయాలు తెలుసుకునేందుకు సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. ఆయా గ్రామాలలో ఎంపీడీఓలు, ఏపిఓలు, ఏపిఎం లు టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ సెక్రటరీ లు,ఈజీఎస్, సీసీ ఐకెపీలను సర్వే అధికారులుగా నియమించడం జరిగిందని అన్నారు. జిల్లాలో 625 మంది సిబ్బందికి శిక్షణ ఇచ్చామని 323 జీపీలు, సుమారు 1,23,894 ఇళ్ల సర్వే చేసి జిల్లాలో మిషన్ భగీరథ నల్లా కనెక్షన్లు ఎన్ని, నీరు వస్తుందా? లేదా అనే వివరాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని, సిబ్బంది ప్రతి ఇంటింటికి వెళ్లి నల్లా కనెక్షన్లు చెక్ చేసి కుటుంబ సభ్యుల వివరాలు మొబైల్ యాప్ లో నమోదు చేయాలని అన్నారు. ప్రతీ ఆపరేటర్ రోజుకు 25 నుండి 50 వరకు అప్లికేషన్లు,10 రోజుల్లో పూర్తి చేయాలని, ఈ సర్వే అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా నుండి మొబైల్ అప్లికేషన్ పై హైదరాబాద్ లో శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్లచే ప్రొజెక్టర్ ద్వారా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ మొబైల్ అప్లికేషన్ పై వివరించి, సందేహాలను నివృత్తి చేశారు. శిక్షణ కార్యక్రమంలో డిఆర్డీఓ కౌసల్యాదేవి, డిపిఓ రామిరెడ్డి, అర్ డబ్ల్యూఎస్ ఈఈ వెంకట రమణ రెడ్డి, ఎంపిఓ లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ ధాన్యం కొనుగోళ్లు
వేగవంతం చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జీ

అక్షర దర్బార్, ములుగు: సీఎంఆర్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సిహెచ్ మహేందర్ జీ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సీహెచ్.మహేందర్ జీ, సివిల్ సప్లై మేనేజర్ బి.రాంపతితో కలిసి జిల్లాలోని మిల్లర్ల యజమానులతో సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సీఎంఆర్ ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని మిల్లర్ల యజమానులకు సూచించారు. ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని, ధాన్యం కొనుగోలు, ఎగుమతులు దిగుమతులు, సీఎంఆర్ ధాన్యం విషయంలో మిల్లర్లు నిర్లక్ష్యం వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ మహేందర్ జీ

పరపతి సంఘాలతో
ఆర్థిక పురోగతి

అక్షర దర్బార్, నర్సంపేట: పరపతి సంఘాలతో ఆర్థిక పురోగతి సాధించవచ్చని గౌడ పరపతి సంఘం అధ్యక్షుడు గండి లింగయ్య గౌడ్ అన్నారు. సోమవారం నర్సంపేట డివిజన్ గౌడ సంక్షేమ సహకార పరిమితి సంఘం ద్వితీయ వార్షికోత్సవ సర్వసభ్య సమావేశం నర్సంపేట పట్టణంలోని పద్మశాలి గార్డెన్స్ లో అధ్యక్షుడు గండి లింగయ్య గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాచర్ల ఐలుమల్లు గౌడ పరపతి సంగం వార్షిక నివేదికను చదివి వినిపించారు. అనంతరం గౌడ వెల్ఫేర్ కమ్యూనిటీ భవన ఏర్పాటు, ప్రతి సభ్యుడికి గ్రూపు ఇన్సూరెన్స్, 2 లక్షల వరకు సాధారణ రుణం మంజూరు వంటి అంశాలపై చర్చించి తీర్మానం. చేశారు. కార్యక్రమంలో ఆర్థిక కార్యదర్శి గండి రాము గౌడ్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గండి లింగయ్య గౌడ్

అసుపత్రిలో ఎమ్మెల్యే కడియం తనిఖీ..

విధుల్లో అలసత్వం ప్రదర్శించిన అధికారులపై ఆగ్రహం

అక్షర దర్బార్, స్టేషన్ ఘనపూర్: స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా అస్పత్రిని, పీహెచ్ సీని ఎమ్మెల్యే కడియం శ్రీహరి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆ సమయంలో అస్పత్రిలో 8 మంది వైద్యులకు ఐదుగురు విధుల్లో లేకపోవడంతో వెంటనే డ్యూటీ రిజిస్టర్ పరిశీలించిన ఎమ్మెల్యే వైద్యులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే జనగామ కలెక్టర్ కు ఫోన్ చేసి విధులకు హాజరు కానీ వైద్యులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిరుపేద ప్రజలకు వైద్య సేవలు అందించాల్సిన వైద్యులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. స్టేషన్ ఘనపూర్ ప్రభుత్వ అస్పత్రిలో ఇప్పటికే దయాలసిస్ సెంటర్ మంజూరైందని తెలిపారు. ఆస్పత్రిలో మహిళలకు ప్రత్యేక వార్డు ఏర్పాటు చేయాల్సి ఉందని, 100 పడకల అస్పత్రిగా అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. త్వరలోనే అస్పత్రిని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని వెల్లడించారు.

ఆస్పత్రిలో తనిఖీ చేస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ఘనంగా ఆలయ
ప్రథమ వార్షికోత్సవం

అక్షర దర్బార్ సంగెం : సంగెం మండలం కుంటపల్లి గ్రామంలో పోచమ్మ, మైసమ్మ తల్లుల ఆలయ ప్రథమ వార్షికోత్సవం కన్నుల పండువగా జరిగింది. ముఖ్య అతిథిగా ఆలయ నిర్మాణ దాత, సంగెం ఎంపీపీ కందకట్ల కళావతి నరహరి హాజరై అమ్మవార్లకు అభిషేకం, అర్చనలు నిర్వహించారు. .

ఎంపీపీ కళావతి దంపతులను సన్మానిస్తున్న గ్రామస్తులు